సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 38 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 21.05.2025




## విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదే..

3లో



# పుష్కర స్నానం.. సర్వపాపహరణం

### కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

**కాళేశ్వరం, మన చౌరాస్తా :**

దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతి పుష్కరాలలో పలు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద తరలివస్తున్నారు. పుష్కర స్నానమాచరించిన భక్తులు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకోవడంతో సర్వ పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో ఆరో రోజు సైతం పలు రాష్ట్రాల నుంచి సరస్వతి పుష్కరాలలో పుణ్య స్నానాలు ఆచరించడానికి భక్తుల వరద కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అహర్నిశలు సేవలందిస్తున్నారు.

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు కాలేశ్వర క్షేత్రానికి పుష్కర స్నానాల కోసం వస్తుండడంతో పారిశుద్ధ్య నిర్వహణ లోపం ఎక్కడ చోటు చేసుకోకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో క్షేత్రంతో పాటు నది తీరంలో పారిశుద్ధ్య కార్మికులతో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా తాత్కాలిక రోడ్లపై దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్లతో నీళ్లు చలిస్తున్నారు.

### ఆర్టీసీ సేవలు భేష్

పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్ నుంచి పుష్కర ఘాట్ వరకు 40 ఉచిత బస్సులను ఏర్పాటు చేసింది.



అంతేకాకుండా భక్తుల రద్దీకి అనుగుణంగా వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ సేవలను అందిస్తుంది. బస్టాండ్ ల వద్ద బాలింత మహిళల కోసం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మంగళవారం సరస్వతి పుష్కరాలలో ఎస్ఐబి డైరెక్టర్ తరుణ్ జోషి రివేణి సంగమంలో పుష్కర స్నానమాచరించారు. అనంతరం కాళేశ్వర స్వామి ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేసి మహాదాశిర్వాదాన్ని అందజేశారు.

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా


The Complete News way

General News

# ఆరో రోజు అదే జోరు

- కాళేశ్వరానికి భక్తుల తాకిడి
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు













## భూసమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** భూసమస్యల పరిష్కారంలో అధికారులు వేగం పెంచాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక ఉప కలెక్టర్లు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి మాడ్యూల్ లో వచ్చిన వివిధ భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ నంబర్, భూ సేకరణ, కోర్టు కేసులు, డిజిటల్ సంతకం వంటి మాడ్యూల్‌లలోని సమస్యల పరిష్కారం దిశగా క్షుణ్ణంగా చర్చించారు. అదే విధంగా ఈ భూ సమస్యల దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, ఆయా భూ సమస్యల పరిష్కారంలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో, అలాగే ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయానికి కలిపి ఇప్పటి వరకు మొత్తం 1900 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మండలాల తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంఆర్పీకే విత్తనాలు విక్రయించాలి

జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం 2, అలాగే తిరుమల ఫెర్టిలైజర్స్ దుకాణాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల క్రయవిక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజూవారీ విక్రయాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను కచ్చితంగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు ఎమ్మార్పీ ధరకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని తెలిపారు. కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏఓ చంద్రన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



Local News



# విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదే..

## ▪ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న రెండో విడత జిల్లా స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ స్థాపనలో విద్యార్థులను ఉన్నతమైన, ఆదర్శవంతమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగా సామర్థ్యాల పెంపునకు నిర్వహిస్తోన్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తాము నేర్చుకుంటూ విద్యా బోధన చేసినప్పుడే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని, విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ భోజన్న, ఏఎంఓ శ్రీనివాస్, ఏసీజీఈ రవి కుమార్, జీసీడీఓ గౌసియా బేగం, కోర్సు ఇంచార్జులు మల్లిఖార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# రికార్డులను పరిశీలిన అడిషనల్ కలెక్టర్

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జిల్లాలోని పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సందర్శించి, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులపై వివరాలను అడిగి తెలుసుకొని, అంనతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే పూర్తి చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నమోదు చేయాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పశువుల కొట్టం, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం స్థానిక మండలంలోని నారబోయిన గూడెం గ్రామ పంచాయతీని సందర్శించి, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. ఈ పరిశీలనలో డీపీఓ స్వరూప, డీఆర్డీఓ వసంత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవీ లత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఎంపీడీవో రాములు, సంబంధిత ఉన్నారు.



# జూన్ 1న జిల్లా స్థాయి చైతన్య గీతాల పోటీలు

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజాకవి జి.వై.గిరి 21వ వర్ధంతి పురస్కరించుకొని జూన్ 1వ తేదీన అభ్యుదయ సామాజిక చైతన్య గీతాల పోటీలు జనగామ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, జి.వై.గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ అన్నారు. మంగళవారం జనగామలో ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ సభ్యుల సమావేశం పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షత జరుగగా ఆయన మాట్లాడారు. ఆదివారం మద్యాహ్నం 3 గంటలకు గబ్బెట గోపాల్ రెడ్డి భవన్, సిపిఐ కార్యాలయంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. అభ్యుదయ, సామాజిక చైతన్య గీతాలు ప్రైవేటు సినిమా పాటలు పాడవచ్చునని అన్నారు. కవులు కళాకారుల ఐక్యవేదిక బాధ్యులు అయిలా సొమనర్సింహచారి 98484 80442, పెట్లోజు సోమేశ్వరాచారి 99489 89778, చిలుమోజు సాయికిరణ్ 70360 84313 ముగ్గురులో ఏ ఒక్కరికైనా ఫోన్ గాని వాట్సప్ ద్వారా గాని ఈనెల 30 తేదీ లోపు ఆసక్తి కలిగిన గాయనీ గాయకులు పేర్లు నమోదు చేసుకోవచ్చునని అన్నారు. పోటీల్లో పాల్గొనే గాయని గాయకులకు ప్రశంసాపత్రాలు అందజేస్తామని, గెలుపొందిన విజేతలకు ప్రముఖుల చేతుల మీదగా బహుమతి ప్రదానం చేస్తామని, అలాగే ప్రజాకవి జి.వై. గిరి జీవిత సాఫల్య పురస్కారం కళలు,సాహిత్యం, స్వచ్ఛంద సేవారంగాల్లోని ముగ్గురుని ఎంపిక చేసి అందజేస్తామని జి.కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ సభ్యులు లగిశెట్టి ప్రభాకర్, అయిలా సొమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, గడ్డం మనోజ్ కుమార్, చిలుమోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి సోమన్నకు రూ.1.11 లక్షల విరాళం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ.1,11,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు మంగళవారం తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు, పద్మ దంపతులు ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్లమ్మ కోసం

# వేణు అష్టకష్టాలు

ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌తో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వేళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ ఈ సినిమాను తన బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.